పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## స్థానిక ప్రజా ప్రతినిధుల హక్కులు, విధులకు ఆటంకం కల్పిస్తున్నా వారిపై

# చర్యలు తీసుకోవాలి

ఆచంట, జనవరి 22 ప్రభాత వార్త:రాజ్యాంగా బద్ధంగా ప్రజల చేత ప్రత్యక్ష్యంగా ఎన్నుకోబడిన స్థానిక సంస్థల ఎస్సి బిసి ప్రజా ప్రతినిధులను అధికారులు పట్టించుకోవటం లేదని, అధికార పార్టీ నాయకులు అడుగడుగునా తమను అవమానిస్తున్నారని, తమ హక్కులు, విధులకు ఆటంకం కల్పించే విధంగా వ్యవహారించడం విచారకరమని వైసీపీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు చిన్నం ఏడుకొండలు డిమాండ్ చేశారు. గురువారం ఆచంట లో నియోజకవర్గ ఎస్సి సెల్, బి సి సెల్ నాయకులు నిర్వహించిన పత్రిక సమావేశంలో ఏడుకొండలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాక్షాత్తు ఆచంట గ్రామ సర్పంచ్ కోట సరోజినీ విధులను ఆటంకపరిచేలా గ్రామ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో సర్పంచ్ హక్కులు కాలేరాసేలా వ్యవరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎస్సీ రిజర్వాడ్ పంచాయతీలో సర్పంచ్ ను అవమానిస్తున్న కార్యదర్శిపై తక్షణమే ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసులు నమోదు చెసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొడమంచిలి గ్రామ సర్పంచ్ కి సంబందించిన పంచాయతీ రికార్డులను తారుమారు చెసి వోచర్లు చించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బిసి మహిళా పండితవిల్లూరు గ్రామ సర్పంచ్ చెక్ పవర్ ఆకారణంగా రద్దు చేయడం, జగన్నాధపురం సర్పంచ్ బిల్లులు నిలుపుదల చేయడం, బిసి ఎంపిపి అయిన పెనుగొండ మండల పరిషత్ సమావేశాన్ని కోరం ఉన్నా సరే సమావేశం జరుపకుండా అడ్డుతగలడం, వివిధ గ్రామాలలో విచారణ పేరుతో సర్పంచ్ లను, నాయకులను వేధింపులకు గురి చేయడం తగదన్నారు. ఇటువంటి దురాగతాలు తక్షణమే అపకపోతే నియోజకవర్గం స్థాయిలో ప్రజా ప్రతినిధులతో ఆమరణ నిరాహార దీక్ష చెప్పడతామని హేచ్చరించారు. అదేవిధంగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే చేయవలసిన శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు తన కుమారుడు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇదిలాగే కొనసాగితే నియోజకవర్గం ఎస్సీ బీసీలు ప్రజాప్రతినిధులు ఏకమై నిరాహార



దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో కేత తాత రావు, జక్కంశెట్టి శ్రీరాములు, కాంద్రేకుల కనకేశ్వర రావు, దొమ్మటి రాంబాబు, గుబ్బల రామకృష్ణ, కొవ్వూరి సురేష్, దొంగ ఉపేంద్ర, చదలవాడ ముత్యాల రావు, పీతల అంబేద్కర్, పీతల జ్ఞాన రాజు కోట గిరిధర్ మండేలా శ్రీను యడ్ల రామకృష్ణ కుసుమె వెంకటేశ్వర్లు ఏనుగుపల్లి వర ప్రసాద్ బ్యూలా ప్రసాద్ కోటే శశిమధు బొరుసు రాంబాబు యల్లమెల్లి రాజేష్ కొండేటి భవాని ప్రసాద్ నక్క శ్రీను పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి యువత ముందుకు రావాలి



తణుకు జనవరి 22ప్రభాతవార్త : పారిశ్రామికవేత్తలు పరిశ్రమ స్థాపన వరకు అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి యువత ముందుకు రావాలని ఆమె సూచించారు. తణుకు మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ అమల్లో భాగంగా "ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ డెవలప్మెంట్" సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, రియల్ ఎస్టేట్ యజమానులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రైవేట్ పారిశ్రామిక వాడల అభివృద్ధిపై అవగాహన పొంది, పలు ప్రశ్నలకు సమాధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందని, వ్యవసాయం, ఆక్వా రంగంలో ఉన్న అభివృద్ధి పారిశ్రామికంగా లేదన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ భూములు కొరత ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైవేటు ఇండస్ట్రీస్ పార్క్స్ పాలసీని అనుసరించి నేడు మీ అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువతకు పరిశ్రమ స్థాపన ఆలోచన ఉన్న ప్రోత్సాహం అవసరం అన్నారు. దీనిని అధిగమించడానికి ప్రైవేటు భూములు కలిగిన యాజమాన్యాలు ముందుకు వస్తే ప్రైవేటు పారిశ్రామిక వాడల అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. తద్వారా యువత ఆలోచనలతో పరిశ్రమలను స్థాపించి జిల్లాను పారిశ్రామికంగా ప్రగతి పథంలో నడిపించవచ్చని తెలిపారు. మన జిల్లాలో ఆక్వా 1.33 లక్షల ఎకరాలు, వ్యవసాయం 2.25 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందన్నారు. అన్ని విధాల ఆర్థికంగా బలంగా ఉన్న మన జిల్లా ఏజెన్సీ జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాతో పోలిస్తే ప్రగతి రేటు, తలసరి ఆదాయం తక్కువగా ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం పారిశ్రామిక అభివృద్ధి తక్కువగా ఉ ఒడటమే అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని, వేలకోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ఒప్పందాలను కూడా చేసుకోవడం జరిగిందన్నారు. మన జిల్లాలో యువతకు పరిశ్రమలను స్థాపించే సత్తా ఉందని, పరిశ్రమల స్థాపనకు యువతను ప్రోత్సహించాలన్నారు. మన రాష్ట్రంలో శ్రీ సిటీ పేరిట 8 వేల ఎకరాలలో 250 పరిశ్రమలతో ప్రైవేటు పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ పరిశ్రమలలో తిరుపతి, నెల్లూరు, తమిళనాడుకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. మన జిల్లాలో కూడా 1947 ప్రాంతంలోనే ఆంధ్ర షుగర్స్ ను స్థాపించి పారిశ్రామికంగా ప్రోత్సహించడం మీ అందరికీ తెలిసిందే అన్నారు. ప్రైవేటు భూములతో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 45 శాతం సబ్సిడీని అందించడం జరుగుతుందన్నారు. అలాగే ల్యాండ్ కన్వర్షన్ చార్జెస్, లేఅవుట్ అప్రూవల్, స్టాంపు డ్యూటీ నూరు శాతం మినహాయింపు ఉంటుందని ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తున్నదని, పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది లేకుండా పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నామని, ఇకముందు కూడా ఇదే వరవడి కొనసాగుతుందన్నారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందు ఉంచేందుకు జిల్లా కలెక్టర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారి సహకారంతో తణుకు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపేందుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరి సహకారంతో జిల్లాలోనే మొట్టమొదటి ప్రైవేటు పారిశ్రామిక వాడను మన నియోజకవర్గంలో స్థాపిస్తానని మీ అందరి తరపున మాటిస్తున్నానని సభాముఖంగా ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏడు సెక్టార్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయల పెట్టుబడితో 16 లక్షల ఉద్యోగాలు కల్పనకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పారిశ్రామిక ప్రగతితో యువతకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ప్రైవేటు పారిశ్రామిక వాడ స్థాపనతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అవగాహన సదస్సులో కొంతమంది ప్రైవేటు భూమి యజమానులు మాట్లాడుతూ చదువుకున్న వారికే సబ్సిడీ ఉంటుందా, రోడ్లు వెడల్పు ఎంత ఉ ఒడాలి, మొత్తం భూముల్లో ఎంత భూమి రోడ్లు, గ్రీనరీ, పార్కింగ్కు కు వదలాలి, సబ్సిడీ ఎంత ఇస్తారు, పరిశ్రమల స్థాపనకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారు, తదితర ప్రశ్నలను అడిగి సమాధానాలను తెలుసుకున్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదగా చీరలు, దుప్పట్లు, ఫ్యాంటు, షర్టు బిట్స్, టవల్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, ప్రైవేటు భూముల యజమానులు, ఔత్సాహిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తితోనే గ్రామాల ఆర్థిక అభివృద్ధి:ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

## స్వయం సహాయక సంఘాలే స్వాలంబనకు మార్గం

పోడూరు, జనవరి 22,ప్రభాత వార్త: గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న స్వయం సహాయక సంఘాలు ఆర్థిక స్వాలంబన దిశగా మరింత బలోపేతం కావాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పోడూరు మండలం కొమ్ముచిక్కాల క్యాంపు కార్యాలయంలో వెలుగు సమైక్య ఆధ్వర్యంలో గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ కుటుంబ పోషణతో పాటు ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక పరిపుష్టికి దోహదపడే ఉత్పత్తి యూనిట్లు గ్రామ స్థాయిలో ఏర్పాటు



చేయాలని వెలుగు సంఘం ఏపీఎంలకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళ స్వయంకృషితో ఎదిగేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. మహిళా సంఘాలు స్వయం ఆధారితంగా నిలబడితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, వెలుగు అధికారులు సమన్వయంతో పనిచేసి డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి పది డ్వాక్రా సంఘాలకు ఒక అబ్జర్వర్?ను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ శక్తి సిబ్బంది డ్వాక్రా సంఘాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తారని అన్నారు. డ్వాక్రా సంఘాల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల కష్టార్జితాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోడూరు, పెనుమంట్ర ఏపీఎంలు, సీసీలు, సీఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల వెలుగు సంఘం అధ్యక్షులు, కూటమి మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జె. సి. రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం జనవరి 22 ప్రభాతవార్త :భీమవరం పురపాలక సంఘ పరిధిలోని తాడేరు రోడ్డులో ఉన్న భీమవరం వృద్ధుల ఆశ్రమాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో జాయింట్ కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, భోజనం, వసతి సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకొని వృద్ధులకు దానిమ్మకాయలు, కమలాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. వృద్ధులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్యం, భద్రత తదితర ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారని వారిలో 35 మందికి వృద్ధాప్య పింఛన్లు అందుతున్నాయని, 15 మందికి ఆధార్ కార్డు లేకపోవడం వల్ల రావడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆధార్ కార్డు లేని వారందరికీ ఆధార్ సీడింగ్ పూర్తి చేసి సత్వరమే వారికి ఆధార్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్, విఆర?లను ఆదేశించారు. అదేవిధంగా వృద్ధులకు వైద్య సేవలు అందించేందుకు 104 వాహనం వారంలో రెండుసార్లు వృద్ధాశ్రమానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధాశ్రమంలో 365 రోజులు వృద్ధులకు నాణ్యమైన పోషకాహారం, పండ్లు అందిస్తూ వారిని ఆదరిస్తున్న నిర్వాహకులను జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి 50 వేల రూపాయలు విలువచేసే వాషింగ్ మిషన్ ను వృద్ధుల ఆశ్రమానికి బహుకరించారు. ఈ సందర్భంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్, మోహన్ రావు, రవికుమార్, రాజు, తదితరులు ఉన్నారు.

## త్వరలో భీమవరంలో ప్రకాశం పంతులు విగ్రహ ప్రతిష్ఠ

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త : ఎన్నో ఏళ్ళుగా భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ లో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ప్రస్తావన ఉండేదని, ఈనాటికి ఒక మార్గం వచ్చిందని రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ చెరుకుపల్లి సంతోష్ అన్నారు. గురువారం భీమవరంలో జరిగిన విగ్రహ స్థాపన కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరంలో త్వరలో ప్రకాశం పంతులు విగ్రహ ప్రతిష్ఠ జరగనుందని, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ సహకరించాలన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్, ప్రకాశం పంతులు మెమోరియల్ ట్రస్ట్ (హైదరాబాద్) డైరెక్టర్, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు లు ఈ విషయంపై మద్దతు



అందివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ్య సమాఖ్య అధ్యక్షుడు బ్రహ్మజ్యోసుల సుబ్రమణ్యం, బ్రహ్మజ్యోసుల ప్రసాద్, వేలూరి బుజ్జి, వేలూరి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగారమ్మ తల్లి జాతర



నరసాపురం జనవరి 22 ప్రభాతవార్త : నరసాపురం చిన్న మామిడిపల్లిలో వేంచేసి ఉన్న నాగారమ్మ తల్లి జాతర మహోత్సవం రెండు రోజులు పాటు అత్యంత వేడుకగా సాగింది . గరగల నృత్యాలు వివిధ మారువేషాలు భారీగా బాణాసంచా కాల్పుల సందడిలో ప్రభ ఉత్సవం జరిగింది. నరసాపురం పరిసర ప్రాంతాల నుండి భక్తులు వేంచేశారు గురువారం నైవేద్యాలు పెట్టారు.

## పాఠశాలలో ఓటర్ల దినోత్సవంపై పోటీలు

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త : జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా భీమవరంలోని 8 పాఠశాలలో రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఓటు హక్కు - విలువ - నమోదు పై వ్యాసరచన పోటీలను నిర్వహించామని కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. భాష్యం, ఎస?ర్ కేఆర్, బార్డోలి, సర్ సివి రామన్, సంస్కార్, శ్రీవిద్య, పీఎస?ం బాలికొన్నత మున్సిపల్ హైస్కూల్లో 214 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి 24న ఏఆర్ కెఆర్ హైస్కూల్లో జరిగే కార్యక్రమంలో బహుమతులు ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు.

## గణతంత్రదినోత్సవ ఏర్పాట్లపై జె. సి. రాహుల్ కుమార్ రెడ్డి సమీక్ష



భీమవరం జనవరి 22ప్రభాతవార్త : భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసే వివిధ శాఖల స్టాల్స్, శకటాలు జిల్లా ప్రగతిని ప్రతిబింబించే విధంగా నూతన ఆలోచనలతో అధికారులురూపొందించాలనిజాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిఅన్నారు. శాఖల వారీగా శఖటాల ప్రదర్శన తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఛాంబర్ నుండి గురువారం వివిధ శాఖల అధికారులతో గూగుల్ మిట్ ద్వారా సమీక్షించారు. వేదికను సుందరంగా అలంకరించాలని, సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ విధిగా పాటించాలని, విఐపిలకు ఆహ్వాన పత్రాలను ముందుగా అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులతో జాతీయ సమైక్యత చాటి చెప్పే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రగతిని ప్రతిబింబించే విధంగా ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల నిర్వహణ సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలు జరిగే ప్రాంతమంతా పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. వచ్చిన వారందరికీ మంచినీటి సదుపాయం, విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఉదయం కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ అనంతరం సాయంత్రం 4.30 గంటల నుండి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో జరిగే కార్యక్రమం, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. రెండు చోట్ల కార్యక్రమాలు ఉన్నందున ఎక్కడ ఎటువంటి జాప్యం లేకుండా ఒక ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షించాలన్నారు. ఈ గూగుల్ మిట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జి.పిచ్చయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ విశ్వాసరావు సేవలు అమూల్యమైనవి, గ్లోరియస్

పెనుమంట్ర, జనవరి 22, ప్రభాతవార్త: సమాజంలో ఎంతో విలువైన సుగంధ తైలం కంటే మంచి పేరు మేలు, శ్రేష్టమని, అటువంటి మంచి పేరు గడించిన పాస్టర్ విశ్వాసరావు సేవలు అమూల్యమైనవని, మరువలేమని బైబిల్ మిషన్ పాస్టర్ జాన్ గ్లోరియస్ అన్నారు. పాస్టర్ విశ్వాసరావు (106) కన్ను మూయడంతో పంపన వారి పాలెంలో సంస్మరణ సభ గాస్పల్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ ఆవరణములో జరిగింది. గత ఐదు దశాబ్దాల పైబడి పెనుమంట్ర మండలంలోని పంపన వారి పాలెం కేంద్రంగా సామాజిక సేవలతో పాటు, ఆధ్యాత్మిక క్రీస్తు బోధనలు ప్రకటిస్తూ, ప్రజలను సన్మార్గం వైపు నడిపించిన ధన్యజీవి పాస్టర్ మానూరి విశ్వాసరావు అని డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస?ర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ పందిరిపల్లి రాజేష్ తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ సాల్మన్ రాజు (చిన్నఅవుట్ పల్లి) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక పలు ప్రాంతాలలో మంచి వ్యాపార



పరిచయాలు కలిగి క్రీస్తు సువార్త పరిచర్యలో బలమైన సాక్షి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కే.రమేష్ బాబు,సత్యానందం, చెల్లప్ప, జెకర్య, జోషి, సామాజికవేత్త చవ్వాకుల భరత్ కుమార్, సోడాదాసి మోహనరావు, గుత్తుల సాల్మన్ దొర, భాస్కరరావు, గుబ్బల సూర్యారావు, పాస్టర్ ఎం.విశ్వాసకుమార్, విజయకుమారి, విశ్వాసులు, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూజివీడులో ఉద్యోగుల ఆందోళన

నూజివీడు/చాట్రాయి, జనవరి 22,ప్రభాతవార్త :నూజివీడు పట్టణంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది గురువారం సాయంత్రం ఆందోళన చేశారు. యూనియన్ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ ఫైడే బ్యాంకింగ్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలన్నారు. శనివారం నాటి వర్కింగ్ అవర్స్ ను శుక్రవారం వరకు సవరించుకొని విధులు నిర్వర్తిస్తామన్నారు. బ్యాంకు ఉద్యోగుల ఆందోళన మేరకు 2024లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ రెండేళ్లు గడిచినప్పటికీ అమలు చెయ్యకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు, న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాలలో ఆందోళన చేపడుతామని స్పష్టం చేశారు. ఈ




కార్యక్రమంలో లోకల్ సెక్రటరీ నాగేశ్వరావు,అనిల్ కుమార్,నూజివీడు పరిధిలో వివిధ బ్రాంచ్ ళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ వారు నెబలైజర్లువితరణ

ఆగిరిపల్లి జనవరి 22 ప్రభాతవార్త :ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ వారు నేబలైజర్లు అందజేయడం అభినందననీయమని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ జె. జగన్మోహన్ రావు అన్నరు. ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శీతాకాలం ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న పేషెంట్లు అధికంగా వస్తున్నందున ఆరోగ్య కేంద్రంలో నేబిలైజర్స్ కొరత ఉండటం వలన పేషంట్లు పడుతున్న ఇబ్బందులను గమనించిన డాక్టర్ జగన్మోహన్ రావు గారు స్థానిక శ్రీ భాగ్యలక్ష్మిఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులైన పాలడుగు వెంకట శ్రీనివాసరావు సంప్రదించగా వారు వెంటనే స్పందించి మూడు నేబి లైజర్స్ ను సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జగన్మోహన్ రావు గారికి



గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ హెచ్ వెంకట రమణ గారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆస్కార్ గారు పాల్గొన్నారు .

## డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల ఏఎన్ఎంలకు శిక్షణ

ఆగిరపల్లి, జనవరి 22 : ప్రభాతవార్త :డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ ప్యారడైజ్ లో ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐఎస్ అడిషన్ ల్ సెక్రెటరీ సునీల్ రాజ్ కుమార్ ప్రారంభించారు. నేషనల్ హెల్త్ మిషన్, యూనిసెఫ్, ఎయిమ్స్ మంగళగిరి, టెలి మానస్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో పని చేస్తున్న ఏఎన్ఎం లకు రెండు రోజుల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థుల్లో ఆందోళన, ఒత్తిడి, మానసిక ఆరోగ్య పరిస్థితిని గుర్తించి తగిన విధంగా కౌన్సిలింగ్ ఇచ్చే అంశాలపై ఏఎన్ఎమ్ లకు శిక్షణనిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో యూనిసెఫ్, ఎయిమ్స్ మంగళగిరి ప్రతినిధులు, పలువుర ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్అధికారులు పాల్గొన్నారు.




## కుళాయి చెరువుకు ఆనుకుని అక్రమ లే అవుట్

మొగల్తూరుజనవరి 22లి(ప్రభాతవార్త)మొగల్తూరు మండలంలోని మొగల్తూరు పంచాయతీ కి జీవనాడిగా ఉన్న మంచినీటి కుళాయి చెరువును ఆనుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు దందా నడుపుతున్నారు మండలంలోని మేజర్ పంచాయతీ గా పేరొందిన మొగల్తూరు పంచాయతీ కులాయి చెరువు వద్ద రియల్ దందా పరుగులు పెడుతుంది దీనిపై పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు మరియు కుళాయి చెరువు మీద ఆధారపడిన పంచాయతీ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ అక్రమ లే అవుట్ లో గృహ నిర్మాణాలు చేపడితే ప్రస్తుతం పంట కాలవకు ఏర్పడిన దుస్థితి కులాయి చెరువుకు కూడా పడుతుందని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని



ప్రజలు కోరుతున్నారు.

# రేగుతున్న దుమ్ము-పంటలకు నష్టం,

## జాతీయ రహదారిని నిరంతరం తడపాలి,

జీలుగుమిల్లి, జనవరి-22, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి నుండి పోలవరం వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 365 బిబి నిర్మాణం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రహదారికి ఇరువైపులు ఉన్న రైతులు వాపోతున్నారు. గురువారం బర్రింకలపాడు వద్ద బాధిత రైతులు తమ గోడును విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారు పనుల వల్ల నిత్యం తిరుగుతున్న వాహనాలతో దుమ్మురేగి రోడ్డుకు ఇరువైపులు ఉన్న తమ పంట పొలాల పై పడి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పొగాకు, మిర్చి, మొక్కజొన్న పంటలపై దుమ్ము పడి ఎందుకు పనికిరాకుండా పోతున్నాయని తెలిపారు. పొగాకు పంటలు పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టమని, సమస్యను ఒకటి రెండు సార్లు సంబంధిత రహదారి సిబ్బందికి తెలిపిన ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జీలుగుమిల్లి నుండి పి అంకంపాలెం వరకు రహదారికి



ఇరువైపులా ఇదే పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. రహదారి అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, సంబంధిత అధికారులు తమ పంటల పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. ఇకనైనా జాతీయ రహదారి అథారిటీ అధికారులు స్పందించి దుమ్ము రేగకుండా నిత్యం ట్యాంకర్లతో తడపాలని, లేదంటే పంటలు పూర్తిగా పాడైపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సుంకవల్లి సాయి, కోలా ధర్మరాజు, ఉప్పలపాటి తాతారావు, పసుపులేటి సత్యనారాయణ, పేరాబత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి అంకంపాలెంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతాం! ఎంపీటీసీ నాలి,

జీలుగుమిల్లి, జనవరి-22, ప్రభాతవార్త: పి అంకంపాలెంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని ఆ గ్రామ ఎంపిటిసి నాలి శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.50.00 లక్షల విలువైన సిసి రహదారులు నిర్మించామని తెలిపారు. గ్రామంలో ఎంపీటీసీ నిధులతో రూ.5.00 లక్షలు, పంచాయతీ నిధులు మరో రూ.5.00 వ్యయంతో 100 మీ.పొడవున సిసి రహదారి పనులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు గ్రామంలో రూ. 40.00 లక్షలు సిసి రహదారులు నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి సం.ర న్నర రూ. 50.00 లక్షల విలువైన సిసి రహదారులు నిర్మించి గ్రామ ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. గ్రామంలో



ఇంత అభివృద్ధి గత ఏ ప్రభుత్వంలో కూడా జరగలేదని తెలిపారు. గ్రామంలో ముఖ్యమైన అన్ని మట్టి రహదారులను సిమెంట్ రోడ్లుగా మార్చమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అంటే అభివృద్ధికి చిరునామా అని ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు.

## ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ల వినియోగం పై అవగాహన

జంగారెడ్డిగూడెం జనవరి 22 ( ప్రభాతవార్త ): జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్ ఎస? వీర ప్రసాద్ ట్రాఫిక్ ఎస్?ఐ కుటుంబరావు తమ పోలీస్ సిబ్బంది తో కలిసి జంగారెడ్డి గూడెం పట్టణ పరిధిలో ప్రత్యేక ట్రాఫిక్ తనిఖీలు నిర్వ హించారు. ఈ తనిఖీలలో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి, సదరు వాహన యజమాను లకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఏర్పాటు చేయించారు. అలాగే, హెల్మెట్ ధరించ కుండా వాహనాలు నడుపు తున్న వారిపై జరిమానాలు విధించ కుండా వారి ద్వారా తక్షణమే హెల్మెట్లు కొనుగోలు చేయించి సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, తమ స్వంత భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



అని తెలిపారు. అతి వేగం, నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాద కరమని హెచ్చరిస్తూ "వేగం వద్దు - ప్రాణం ముద్దు" అనే నినాదాన్ని ప్రతి వాహనదారులు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాల ను పాటిస్తూ సురక్షిత మైన ప్రయాణాలు చేయాలని జంగారెడ్డి గూడెం పోలీస్ శాఖ ప్రజలకు పిలుపు నిచ్చింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చాట్రాయి, జనవరి 22, ప్రభాతవార్త : చాట్రాయి సహకార సంఘంలో అప్పుదారుడు అయిన ఓరుగంటి గురవయ్య మృతి చెందగా మట్టి ఖర్చుల నిమిత్తం 10వేలు చాట్రాయి సంఘ ఛైర్పర్సన్ తుమ్మల రామ్మోహనరావు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందచేశారు. సహకార సంఘంలో రుణాలు తీసుకున్న రైతులకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, సంఘ డైరెక్టర్లు కాలసాని సత్యనారాయణ, దివ్వెల జయరాజు, మరియు తుమ్మల కరుణాకర్, తుమ్మల జగన్, తుమ్మల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భూ వివాదంలో పురుగు మందు తాగిన భార్యాభర్తలు

చాట్రాయి, జనవరి 22, ప్రభాతవార్త : చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం గ్రామంలో భూవివాదం ను పురస్కరించుకొని భార్యాభర్తలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం కృష్ణారావు పాలెం గ్రామానికి చెందిన పందు తిరుపతి దాసు, రామచంద్రయ్యలు అన్నదమ్ములు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా భూమి వివాదం జరుగుతుండగా ఇరువురు తమకున్న ఆధారాలు తీసుకుని రెవెన్యూ కార్యాలయంలో చుట్టూ తిరుగుతూ వస్తున్నారు. తిరుపతి దాసుకు ఉన్న ఆధారాలను చూపిస్తూ తనకు రక్షణ ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ వివాదం జరుగుతుండగా తిరుపతి దాసు అన్న రామచంద్రయ్య తోటలోని మామిడి చెట్లను నరికేందుకు ప్రయత్నించడంతో మనస్థాపానికి గురైన



తిరుపతి దాసు అతని భార్య తో కలిసి పురుగుమందు తాగారు. ఆత్మహత్య యతనానికి పాల్పడిన ఇరువురిని 108 అంబులెన్స్ ద్వారా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తిరుపతి దాస్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామంలో పరిస్థితిని చాట్రాయి ఎస్సై రామకృష్ణ, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి పరిశీలిస్తున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ పథకాలను

## యువత ఉపయోగించుకోవాలి

భీమవరం టౌన్, జనవరి 22 : ప్రభాతవార్త :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలను ఎస్సీ,ఎస్టీ యువతీ, యువకులు ఉపయోగించుకోవాలని జిల్లాగ్రామీణాభి వృద్ధిసంస్థ పీడీ ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక డి.ఆర్.డి.ఏ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ నూతన డైరీని పీడీ ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీ ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల మధ్య అసమానతలు పోయి సమాన అవకాశాలతో అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ నిరుద్యోగ యువతీ, యువకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సబ్సిడీ పథకాలను ఉపయోగించుకొని స్వయం ఉపాధిని పెంచుకోవాలన్నారు. సెర్ప్, ఎం.ఎస్.ఎం.ఈ., పి.ఎం.ఇ.జి.పీ., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ., పి.ఎం.ఎం.ఎస్.వై వంటి పథకాలు ఉ



పయోగించుకోవాలన్నారు. ఉన్నతంగా ఎదగడానికి ఉద్యోగంతో పాటు చిన్న పాటి వ్యాపారంతో కూడా మరింతగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పన పథకాలను మరింత పెంచాలని కోరారు. సబ్సిడీ పథకాల్లో సబ్సిడీని సకాలంలో విడుదల చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

## బాలల భవిష్యత్తే లక్ష్యం: బాల్యవివాహాలపై ప్రత్యేక అవగాహన

పోడూరు: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, వాటికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన వారందరూ శిక్షార్హులేనని పోడూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎం. ఉమా హెచ్చరించారు. బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం పోడూరు ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురోహితులు, పాస్టర్లు, ముస్లిం మత పెద్దలు హాజరై బాల్యవివాహాల దుష్పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమా మాట్లాడుతూ బాల్యవివాహాలు బాలల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడుతున్నాయని వివరించారు.




బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వ చట్టాలు కఠినంగా అమలులో ఉన్నాయని, ప్రజలు సహకరించి ఇటువంటి అక్రమాలకు తావు లేకుండా చూడాలని ఆమె కోరారు. మత పెద్దలు సమాజంపై ప్రభావం కలిగిన వ్యక్తులైనందున బాల్యవివాహాల నివారణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## స్వర్ణకార సంఘ


## మాజీ నాయకుల సంస్మరణ.



తణుకు,జనవరి 22 (ప్రభాత వార్త): తణుకు లో పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా స్వర్ణకార సంఘ మాజీ అధ్యక్షులు చిప్పాడ వెంకటేశ్వరరావు, పట్టణ స్వర్ణకార సంఘ మాజీ అధ్యక్షులు అప్పల బత్తుల అప్పారావు, సీనియర్ నాయకులు చిప్పాడ శ్రీనివాస్ ముగ్గురి వర్ధంతి ని నిర్వహించారు. జిల్లా స్వర్ణకార సంఘ మాజీ ప్రధాని కార్యదర్శి గురజాపు రాజలింగాచారి, పట్టణ స్వర్ణకార సంఘం గౌరవాధ్యక్షులు శొంఠి యాన లక్ష్మణరావు నాయకులు జిల్లా సంఘానికి చేసిన సేవలను కొనియాడారు. వెంకటేశ్వరరావు 20 సంవత్సరములు స్వర్ణకార సంఘానికి సేవలందించారన్నారు. రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా సంఘం మంచి పేరు తెచ్చుకుందని అన్నారు. గౌరవాధ్యక్షులు కీర్తి శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు నాగుమల్లి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కోరుమిల్లి సుబ్బారావు, తమిరి శ్రీనివాస్, వెండి శ్రీను, బొల్లోజు మల్లికార్జునరావు, అనుపోజు జగన్నాథం, కడలి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయికి ఎంపికైన చాట్రాయి విద్యార్థులు





చాట్రాయి, జనవరి 22, ప్రభాతవార్త : మండలంలోని తుమ్మగూడెం కొత్తగూడెం హెచ్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థులు పరిమి ప్రశస్త, గాలంకి విజిత్ లు లీఫ్ ఫర్ ఏ వరల్డ్ మేకింగ్ ఇండియా ఇంగ్లీషు లిటరేచర్ పోటీల్లో ఎంపిక కాగా కాకినాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. విద్యార్థుల ప్రతిభకు కృషి చేసిన ఉపాధ్యాయులు ఎస్ కిరణ్ కుమార్, ఏ వెంకట క్రాంతి కుమార్, సిహెచ్ సుధీర్ లను మండల విద్యాశాఖ అధికారులు మాసగిరి శ్రీనివాస్, వి బ్రహ్మచారి ప్రశంసించగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## మౌంజీ పాడులోకేష్ జన్మదినోత్సవ వేడుకలు.

అత్తిలి /పెంటపాడు జనవరి 22 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా ఒక రోజు ముందుగా పెంటపాడు మండలం మౌంజీపాడు లో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య జన్మదినోత్సవం వేడుకలు నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కెట్ పాకెట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ నాగేశ్వరరావు సర్పంచ్ ఆలపాటి రామకృష్ణ,అధ్యక్షుడు నెక్కలపూడి శ్రీరామమూర్తి, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్ చార్జి నెక్కలపూడి రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లిపూడి వెంకన్న గ్రామ పెద్ద లక్కదాసు కనకయ్య పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి పాల్గోన్నారు.

## నేడే దేవస్థానం చైర్మన్ల ప్రమాణ స్వీకారం.

అత్తిలి జనవరి 22 (ప్రభాత వార్త): అత్తిలి ఉమాసిద్ధేశ్వర స్వామి ఆలయ చైర్మన్గా బండి శ్రీనివాస్ , ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్గా తోట అయ్యప్ప , ఇతర ధర్మ కర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేస్తారని మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు తెలిపారు..

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు.



అత్తిలి జనవరి 22 (ప్రభాతవార్త ): అత్తిలి అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలక్ష్మిఆధ్వర్యంలో తణుకు వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లోడి సి పి యు కౌన్సిలర్ మిషన్ వాత్సల్య స్కీం: సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలు దాని వలన కలిగే ఇబ్బందులు తెలిపారు.. ఈ కార్య క్రమమునకు పాస్టర్స్, పురోహితులు, ఇమామ్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ విజయకుమారి ,కనకమహాలక్ష్మి, శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పందెం కోళ్ళు దొంగలించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



మండవల్లి జనవరి 22 (ప్రభాతవార్త) :పందెం కోళ్ళు దొంగలించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మండవల్లి ఎస? సిహెచ్ రామచంద్రరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని పసలపూడి గ్రామానికి చెందిన గన్నమనేని సుధాకర్ తన వద్ద పెంచుకుంటున్న 12 పందెం కోళ్లను గత నెలలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. దీనిపై సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పందెం కోళ్లను దొంగతనం చేసిన జీరా విష్ణు, మాచెర్ల యేసు బాబు ను గురువారం పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ 1లక్ష 50 వేలు విలువైన కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్కు తరలించారు. ఈ అరెస్టులో ఎస్సై తోపాటు కే రవికుమార్,వీరా స్వాములు వున్నారు.

## పాఠశాలలో ఓటర్ల దినోత్సవంపై పోటీలు



భీమవరం జనవరి 22 ప్రభాతవార్త :జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా భీమవరంలోని 8 పాఠశాలలో రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఓటు హక్కు - విలువ - నమోదు పై వ్యాసరచన పోటీలను నిర్వహించామని కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. భాష్యం, ఎస?ర్ కేఆర్, బార్డోలి, సర్ సివి రామన్, సంస్కార్, శ్రీవిద్య, పీఎస?o బాలికొన్నత మున్సిపల్ హైస్కూల్లో 214 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి 24న ఏఆర్ కెఆర్ హైస్కూల్లో జరిగే కార్యక్రమంలో బహుమతులు ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. మణికంఠ, వెంకట్రావు, విఆర్వో అడవి శ్యామ్, యాకోబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమవరంలో జాదూగర్ సికిందర్ ఇంద్రజాల ప్రదర్శన

### - హాస్యం, వినోదం, విజ్ఞానం, ఉత్కంఠతో మాయాజాలం .. సికిందర్

భీమవరం జనవరి 22 ప్రభాతవార్త :తొలిసారిగా ఇంద్రజాల ప్రదర్శనతో భీమవరం ప్రజలను అలరించడానికి వచ్చామని జాదూగర్ సికిందర్ తెలిపారు. భీమవరం వెంకట్రామ థియేటర్ లో ఈనెల 24వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు జాదూగర్ సికిందర్ ఇంద్రజాల ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి ఇంద్రజాల ప్రదర్శనలు భీమవరం నుంచే ప్రారంభిస్తున్నామని, ప్రతి రోజు రెండు షోలు, శని, ఆదివారం, సెలవు దినాలలో మూడు షో లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మొదట సికింద్రాబాద్ లోనూ తర్వాత వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో ఇంద్రజాల ప్రదర్శనలు ఏర్పాటు చేశామని, తొలిసారి పవిత్ర వారణాసిలో లక్షమందితో ఇంద్రజాల ప్రదర్శనలు చేశామని అన్నారు. ఇప్పటి వరకు 15000 కుపైగా ఇంద్రజాల ప్రదర్శనలు చేశామని సికిందర్ తెలిపారు. సుమారు 50 మందితో హాస్యం,



విజ్ఞానం, వినోదం, ఉత్కంఠతో ఇంద్రజాల ప్రదర్శన అనుక్షణం వైవిధ్యపూరితంగా సాగుతుందన్నారు. ఈ జాదూగర్ సికిందర్ ఇంద్రజాల ప్రదర్శనను అందరూ తిలకించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆర్గనైజర్ సయ్యద్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులతో చేపలకు తెగుళ్లు

నరసాపురం జనవరి 22 ప్రభాతవార్త :డెల్టాలో చేపలు చెరువులకు తెగుళ్ళ సమస్య తీవ్రంగా ఉంది. నరసాపురం పాలకొల్లు వీరవాసరం మొగల్తూరు భీమవరం గణపవరం ఆకివీడు ఉండి మండలాల్లో చేపల చెరువుల సాగు ఎక్కువగా కలదు దాదాపు రెండు లక్షల ఎకరాల్లో చేపలు రొయ్యల పెంపకం సాగుతోంది .గత ఐదు ఆరు నెలలుగా చేపల చెరువులకు మాత్రం వాతావరణ సమస్య తీవ్రమైంది కొంతకాలం వర్షాలు ఆ తరువాత చలిగాలులు మంచుతో చేపలు ఎదుగుదల పడిపోయింది . ఎందుకు తోడు పేను శంకు జలగ మొప్ప వాపు వ్యాధి శరీరం పై పుండ్లు చేపలు ఎదుగుదలను పూర్తిగా దిగజార్చింది. దీంతో ఆక్వా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది రైతులు చాపల పరిస్థితిని చూసి దిగాలు పడుతున్నారు పెట్టిన పెట్టుబడి కి వచ్చే దిగుబడికి అసలు పొంతన ఉండడం లేదని వాపోతున్నారు. గత రెండు నెలలుగా మంచు తీవ్రంగా పడడంతో కూలింగ్ విపరీతంగా పెరిగి చేపలు



ఎదుగుదల పడిపోవడమే కాకుండా శరీరంపై పుండ్లు కూడా ఎక్కువగా ఉన్నాయి . ఫలితంగా చాలా వరకు చేప ఎగుమతికి పనికిరాకుండా పోతుంది మత్స్యశాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులను అప్రమత్తం చేసి తగినంత మందులను వాడేలా సూచనలు చేయాలని కోరుతున్నారు.

## నారాయణీయం పారాయణ

ఆగిరిపల్లి మండలం జనవరి 22 ప్రభాతవార్త :శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి మాఘమాస రథోత్సవం తిరునాళ్ళ లో భాగంగా స్థానికఆర్యవైశ్య వాసవి మహిళా మండలి సభ్యులు నారాయణీయం పారాయణం చేశారు. పెద్ద కొట్టాయి లో కళ్యాణార్థం వేచియున్న శోభనాచలని ముందు ఈ పారాయణం జరిగింది 100 దశకాలు అనగా 1036 శ్లోకాలతో పూర్తి సంస్కృతంలో ఉండే ఈ నారాయణీయం ఒక భక్తి రచన .1586లో నారాయణ భట్టతిరి గారిచే వ్రాయబడి న ఈ నారాయణ శ్లోకాలు చదవటం వల్ల దేహంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్య వ్యవస్థ సరిగా పనిచేస్తుందని భక్తులనమ్మకం. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ శ్లోక పారాయణం భక్తులను విశేషంగా ఆకర్షించింది. మహిళా మండలి అధ్యక్షురాలు చలువాది శైలజ, కార్యదర్శి మానేపల్లి సునీత ,యండూరు భవానీగార్ల ఆధ్వర్యంలో మహిళా సంఘం వారు పాల్గొన్నారు. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం రజక సంఘం వారు శాంతి కళ్యాణం నిర్వహించారు. గ నిత్య కళ్యాణోత్సవములు వైశ్య సంఘం వారు మడిపల్లి గోపాలకృష్ణ కుమార్ అండ్ బ్రదర్స్



మానేపల్లి జగదీశ్వర్ రావు దంపతులు తవ్వ మురళీధర్ దంపతులు జూలూరు చంద్రమౌళేశ్వరరావు అండ్ సన్ దంపతులు, కల్లూరు ముక్తేశ్వరరావు అండ్ సన్ దంపతులు కైంకర్య పరులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సి హెచ్ సాయి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు గుడిపూడి రామ అనంతకృష్ణ, లీలా మనోహర్ ప్రసాదులు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొల్లేటికోటలో శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర సమన్వయ సమావేశం

కైకలూరు జనవరి 22 (ప్రభాతవార్త) :మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానము నందు ఫిబ్రవరి నెల 18వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు జరగబోయే తీర్థ జాతర మహోత్సవం నిమిత్తం గురువారం దేవస్థానము నందు వివిధ శాఖల అధికారులతో ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాసు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పాల్గొని జాతర మహోత్సవాలపై సమీక్షించారు. ముందుగా శ్రీ జలదుర్గ సమేత శ్రీశ్రీశ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొన్ని సలహాలు సూచనలు చేశారు. జాతర మహోత్సవాల సమయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అనంతరం ఇటీవల కొల్లేరుపై అటవీ శాఖ అధికారులు పెడుతున్న ఆంక్షలపై విసిగిపోయిన కొల్లేరు గ్రామస్తులు కొల్లేరు నుండి అమరావతికి పాదయాత్ర ద్వారా



వెళ్లి డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ను కలిసి తమ సమస్యలను విన్నవించుకుంటామని దానికి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అనుమతి ఇవ్వాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మనకు మంచి ప్రభుత్వం ఉందని పాదయాత్ర ఏమి వద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడవి కృష్ణ, భలే యేసు రాజు, కొల్లి వరప్రసాద్ (బాబి), పొత్తూరి వాసురాజు, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, జల్లూరి వెంకన్న, భలే సముద్రుడు, జయమంగళ సుబ్బరాజు, సైదు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులను పిఏసిఎస్ లో మెంబర్లు గా చేర్చుకుని

## పంట రుణాలను అందజేయాలి..

తణుకు: జనవరి 22, ప్రభాత వార్త :తణుకు మండలం వేల్పూరు గ్రామం ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు డివిడెండ్, వడ్డీ రాయితే పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సహకార సంఘాలు ఎరువులు అమ్మకాలు, పాల సేకరణ, గోల్డ్ లాకర్స్, పంట రుణాలు తదితర సేవలను రైతులకు అందిస్తూ ఆర్థికంగా బలపడడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. ఇక్కడ ఉన్న రైతు మెంబర్స్ అందరికీ కూడా డివిడెండ్ రూపంలో 668 మంది రైతులకు ఇంచుమించు 14 లక్షల రూపాయలు, 23, 24 సంవత్సరాల సంబంధించి వెయ్యి మంది రైతులకు మూడు సార్లు వడ్డీ రాయితీ 18 లక్షల 51 వేల రూపాయలు అందించే కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. మన ముఖ్యమంత్రి రైతులకు ప్రభుత్వం అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నుంచి అన్ని రకాలుగా సహాయం చేయాలి అని చెప్తారు. అలాగే కొత్తగా వచ్చే అధునిక టెక్నాలజీ అన్ని అందివ్వాలి చెప్పడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మన జిల్లాకి 43 డ్రోన్లు సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు. మారుతున్న కాలంలో కూలీల లభ్యత సరిగ్గా లేక రైతులకు ఇన్పుట్ ఖర్చు ఎక్కువ అవుతున్న సందర్భంలో ఈ డ్రోన్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వారికి ఆదాయం వనరుగా ఉంటూ రైతులకు సహకారంగా ఉండటానికి ఉపయోగిస్తారన్నారు. యూరియా మన జిల్లాకి ఎంత అవసరం



ఉంది అంటే అంత మనకి పంపించడం జరుగుతోందని, రైతులు ఎవరు కూడా రాబోయే పంటకు ఎవరు స్టాక్ చేసుకోవద్దని తెలిపారు. ఎంత అవసరమైతే అంతే రైతులు తీసుకోవాలి, ఎప్పుడు అవసరమైతే అప్పుడు మీకు కావాల్సిన అంత యూరియా అందివ్వడానికి ప్రభుత్వము, జిల్లా యంత్రాంగం, ఎమ్మెల్యే అంతా కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. మన జిల్లా దేశవ్యాప్తంగానే ఎక్కువ యూరియా వినియోగించే జిల్లాల్లో ప్రముఖంగా కనబడుతోందని, దయచేసి అందరు యూరియా వాడకాన్ని తగ్గించుకోవలసిందిగా ముఖ్యమంత్రి కూడా పదే పదే చెప్తూ ఉంటారన్నారు. యూరియా ఎక్కువ వినియోగం వల్ల మన ఆహారంలో, మన తాగునీటిలో, గాల్లో కలిసి పెద్దలకి, పిల్లలకి కూడా ఆరోగ్యానికి హానికరం కావడం మన కళ్ళతో మనం చూస్తున్నాం అన్నారు. డిపార్ట్మెంట్ ఇచ్చే సూచనలు పాటిస్తూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు.